సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, గొర్రెలు, మేకల అభివృద్ధి చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్

భువనగిరి అర్బన్ : ర్యాలీలో డప్పు కొడుతున్న భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు

దారులన్నీ కేసీఆర్ సభ వైపే..

- స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు
- 50వేల మంది దాకా సభకు హాజరు
- నియోజకవర్గమంతా గులాబీమయం
- ఎటు చూసినా ఫ్లెక్సీలు, బీఆర్ఎస్ జెండాలే దర్శనం
- బైక్ ర్యాలీలతో వచ్చిన యువత

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభతో దారులన్నీ భువనగిరి వైపే సాగాయి. పల్లె, పట్నం, చిన్నా పెద్దా తేడా లేకుండా కేసీఆర్ సభకు బైలెల్లాయి. జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభకు ఊహకందనంతగా జనం తరలివచ్చారు. భువనగిరి నియోజకవర్గంలోని నలుమూలల నుంచి రైతులు, మహిళలు, యువకులు, బీఆర్ఎస్ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు వేల సంఖ్యలో సభకు హాజరయ్యారు. సుమారు ఐదు వేల వాహనాల్లో స్వచ్ఛందంగా తరలివచ్చారు. సభ స్థలం చిన్నగా ఉండడంతో వేల మంది మైదానం బయట, రోడ్డు మీదనే ఉండిపోయారు. బహిరంగ సభకు సుమారు 30వేల మందికి పైగా హాజరైనట్లు తెలుస్తున్నది. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దిశానిర్దేశంతో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆశీర్వాద సభకు సకల జనులు స్వచ్ఛందంగా తరలివచ్చేలా సంసిద్ధులను చేసి సఫలీకృతులయ్యారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా బీబీనగర్, పోచంపల్లి నుంచి వచ్చేవారికి.. వలిగొండ నుంచి వచ్చేవారికి, భువనగిరి మండలం వారికి పార్కింగ్ పాయింట్లు పెట్టారు.

భువనరి కలెక్టరేట్ : నాగిరెడ్డిపల్లి నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి గులాబీమయం..

ప్రజా ఆశీర్వాద సభతో ఉమ్మడి జిల్లాలో ఎన్నికల శంఖారావం పూరించినట్లయ్యింది. ప్రజా ఆశీర్వాద సభకు కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కావడం, తొలి సభ కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మర ఏర్పాట్లు చేశాయి. అడుగడుగునా బీఆర్ఎస్ జెండాలు, కారు గుర్తులు, ఫ్లెక్సీలు కనిపించాయి. సభలో ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు ఆకట్టుకున్నాయి. గులాబీ టోపీలు, కండువాలతో జనం తరలివచ్చారు.

బైక్ ర్యాలీలతో ఘన స్వాగతం..

యువత సైతం కేసీఆర్ సభకు కదం తొక్కింది. అన్ని మండలాల నుంచి బైక్‌లతో తరలి వచ్చారు. యువ నేతలు అక్కడక్కడ బైక్ ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. మండలాలు, పట్టణాలు, గ్రామాల ఇన్‌చార్జిలు భారీగా జనాన్ని సమీకరించడంలో విజయవంతమయ్యారు. సభ సక్సెస్‌తో జిల్లాలో బీఆర్ఎస్ బలం మరింత పెరిగిందని ఆ పార్టీ శ్రేణులు సంబరపడుతున్నాయి.

భువనగిరి అర్బన్ : 30వ వార్డు నుంచి సభకు తరలివెళ్తున్న ముస్లిం మహిళలు

సభ స్థలానికి హెలికాప్టర్‌లో వస్తున్న సీఎం కేసీఆర్‌కు చెయ్యెత్తి స్వాగతం పలుకుతున్న ప్రజలు

భువనగిరి కలెక్టరేట్ : బండసోమారం నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి నుంచి తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఉండ్రుగొండలో వైభవంగా కల్యాణోత్సవం

చివ్వెంల, అక్టోబర్ 16 : మండలంలోని ఉండ్రుగొండ గుట్టల్లో కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం అశ్వయుజ మాస నక్షత్రం సందర్భంగా శ్రీమాన్ ఆసూరి అరవిందాచార్యులు, ఆలయ అర్చకుడు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం ఘనంగా జరిపించారు. అనంతరం అన్నదానం చేశారు. కల్యాణానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు, హైదరాబాద్, గుంటూరు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రమణేశ్వరంలో దుర్గామాతకు పూజలు

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 16 : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని నాగిరెడ్డిపల్లి సమీపంలోని శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో దుర్గామాతకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి రమణానంద మహర్షి పుష్పార్చన, అభిషేకం, దూప దీప నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న రమణానంద మహర్షి

ముగిసిన రాష్ట్రస్థాయి గురుకుల క్రీడా పోటీలు

- ఓవరాల్ చాంపియన్‌గా మిర్యాలగూడ

విజేతలుగా నిలిచిన మిర్యాలగూడ గురుకుల పాఠశాల విద్యార్థులు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 16: రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ జోనల్ స్పోర్ట్స్ సోమవారం ముగిసాయి. డీఈఓ నారాయణరెడ్డి, జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి ధనుంజయ, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఓఎస్‌డీ ఇ.శ్రీనివాసశర్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ పి.శ్రీనివాసశర్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నట్లు తెలిపారు. గురుకుల విద్యార్థులను క్రీడల్లో ముందుకు తీసుకెళ్లేందుకు 32 స్పోర్ట్స్ అకాడమీలను ప్రారంభించామని, స్టేట్ లెవెల్ స్పోర్ట్ అకాడమీ షేక్‌పేట(హైదరాబాద్)లో ఏర్పాట్లను సంస్థ ప్రారంభించిందని తెలిపారు.

అండర్ -14 విభాగంలో విజేతలు..

- కబడ్డీలో ప్రథమ స్థానం మోత్కూర్, ద్వితీయ స్థానం హుజూర్‌నగర్.
- ఖోఖోలో ప్రథమ స్థానం మిర్యాలగూడ, ద్వితీయ జనగామ.
- టెన్నీకాయిట్(డబుల్) విభాగంలో ప్రథమ స్థానం నకిరేకల్, ద్వితీయ స్థానం మిర్యాలగూడ.
- చెస్(సింగిల్) ప్రథమ స్థానం మిర్యాలగూడ, ద్వితీయ స్థానం తిప్పర్తి.
- క్యారమ్స్ (డబుల్)ప్రథమ స్థానం హుజూర్‌నగర్, ద్వితీయ మిర్యాలగూడ.
- ఓవరాల్ ఛాంపియన్‌షిప్ మిర్యాలగూడ విద్యార్థులు కైవసం చేసుకున్నారు.

అండర్-17 విభాగంలో

- కబడ్డీలో ప్రథమ స్థానం నకిరేకల్, ద్వితీయ స్థానం మిర్యాలగూడ.
- ఖోఖోలో ప్రథమ స్థానం మిర్యాలగూడ, ద్వితీయ స్థానం మునగాల.
- వాలీబాల్ విభాగంలో ప్రథమ స్థానం అనుముల, ద్వితీయ స్థానం రాజాపేట విద్యార్థులు సాధించారు.
- బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో ప్రథమ స్థానం మిర్యాలగూడ, ద్వితీయ స్థానం చండూరు నిలిచింది.
- హ్యాండ్‌బాల్ విభాగంలో ప్రథమం జనగాం, ద్వితీయ ఘనపూర్.
- ఫుట్‌బాల్ విభాగంలో చండూరు విద్యార్థులు ప్రథమ, భువనగిరి విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.
- టెన్నీకాయిట్‌లో ప్రథమ స్థానం నకిరేకల్, ద్వితీయ చివ్వెంల.
- చెస్ సింగిల్ ప్రథమ స్థానం మిర్యాలగూడ, ద్వితీయ ఘనపూర్.

పథకాలు సాధించిన భువనగిరి గురుకుల పాఠశాల విద్యార్థులు

- క్యారమ్స్ (డబుల్)లో ప్రథమ స్థానం హుజూర్‌గర్, ద్వితీయ తిప్పర్తి.
- ఓవరాల్ ఛాంపియన్‌గా మిర్యాలగూడ గురుకుల పాఠశాల నిలిచింది.

అండర్-19 విభాగంలో..

- కబడ్డీలో మిర్యాలగూడ ప్రథమ స్థానం, రాజాపేట ద్వితీయ స్థానం.
- ఖోఖోలో మిర్యాలగూడ ప్రథమం, జనగాం ద్వితీయ స్థానం.
- వాలీబాల్‌లో రాజాపేట ప్రథమ స్థానం, భువనగిరి ద్వితీయ స్థానం.
- బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో మిర్యాలగూడ ప్రథమ స్థానం, నకిరేకల్ ద్వితీయ స్థానం.
- హ్యాండ్‌బాల్ పోటీల్లో ఘనపూర్ ప్రథమ స్థానం, జనగాం ద్వితీయ.
- ఫుట్‌బాల్ విభాగంలో చండూరు విద్యార్థులు ప్రథమ స్థానం, ఘనపూర్ విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.
- టెన్నీకాయిట్‌లో ప్రథమ స్థానం చివ్వెంల, ద్వితీయ స్థానం జనగాం.
- చెస్(సింగిల్)లో ప్రథమ స్థానం నకిరేకల్, ద్వితీయ స్థానం తిప్పర్తి.
- క్యారమ్స్(డబుల్)లో ప్రథమ స్థానం ఘన్‌పూర్, ద్వితీయ చివ్వెంల.